అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

● కార్పొరేటర్ సబీహ బేగం



రహీమున్నీసా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదం బాధాకరమని, అధైర్య పడొద్దు అండగా ఉంటానని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో అల్లాపూర్ డివిజన్ పద్మావతినగర్ కాలనీకి చెందిన రహీమున్నీసా (60) కూడా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సబీహ బేగం సోమవారం మృతురాలి కుమారులు యూసుఫ్, యూనుస్‌లను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ భరోసానిచ్చారు. ఆమె వెంట జుబేర్, పర్వీన్ సుల్తానా తదితరులు ఉన్నారు.

పుస్తకాలతో స్నేహం చేయండి

● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చందన



గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ చందన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాను పక్కన పెట్టి పుస్తకాలతో స్నేహం చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చందన విద్యార్థులకు సూచించారు. లైబ్రరీ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. చందన మాట్లాడుతూ, విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా పుస్తక అధ్యయనం చేయాలన్నారు. పోటీ పరీక్షలు, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుటకు కంప్యూటర్, శాస్త్ర సాంకేతిక అంశాలకు సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ మధుసూదన్, అధ్యాపకులు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, ఉదయ్, పద్మ, మంజుల, జలీల్, జానారెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్ డే.. నవీన్‌యాదవ్



ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్‌గౌడ్ తన మిత్రబృందంతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాచమల్ల క్రిష్ణగౌడ్, విక్రమ్‌గౌడ్, మహేష్ గౌడ్, బాబుగౌడ్ పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి ఆలయానికి నటుడు సుమన్



లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్న సినీనటుడు సుమన్, తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) కేపీహెచ్‌బీ ధనలక్ష్మీ సెంటర్ శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమంలో సినీనటుడు సుమన్ పాల్గొన్నారు. మూర్తి ఆహ్వానం మేరకు వచ్చిన ఆయన ప్రశాంతత కోసం పూజలు, హోమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అయ్యప్ప స్వాములు, భక్తులను అభినందించారు.

హత్య కేసు ఛేదించిన పోలీసులు

● నలుగురు అరెస్ట్.. రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం



కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసీపీ శ్రీధర్

రాయదుర్గం, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం లెదర్ ఇండస్ట్రీ సమీపంలో జరిగిన ఓ వ్యక్తి హత్య కేసును రాయదుర్గం పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 11న రాయదుర్గం లెదర్ ఇండస్ట్రీ వద్ద ఓ వ్యక్తి గాయాలతో పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. బాధితుడిని వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అదే రోజు ఉదయం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదయింది. ఈ కేసు ఆధారంగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తిని సౌరబ్‌కుమార్(24)గా పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ 13వ తేదీన మృతిచెందాడు. ఈ కేసు విచారణలో సెంట్రింగ్ కర్రలతో దాడిచేసినట్లు ఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా ఓ ద్విచక్రవాహనం అనుమానాస్పదంగా కనిపించింది. నడుచుకుంటూ వస్తున్న సౌరబ్‌కుమార్‌ను బైక్‌పై ఉన్న నలుగురు దుండగులు ఎక్కించుకుని అతని చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ఇవ్వాలని బలవంతం చేశారు. సౌరబ్ వాగ్వాదానికి దిగడంతో దుండగులు సెంట్రింగ్ కర్రలతో దాడిచేసి బలవంతంగా ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. ఈ దాడి కారణంగానే సౌరబ్‌కుమార్ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మహమ్మద్‌తో పాటు ఇద్దరు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద దాడికి ఉపయోగించిన రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



వివిధ క్రీడల్లో పాల్గొన్న మహిళా క్రీడాకారులు



మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అట్టహాసంగా అథ్లెటిక్ పోటీలు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 180మంది క్రీడాకారులు

ఖేల్‌కాలనీ, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల హాకీ మైదానంలో సంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి. దాదాపు 180మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్, చీఫ్ ప్యాట్రన్ సోము సత్యనారాయణ, అనంతరెడ్డి తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు వయస్సుతో నిమిత్తం లేదని ఇక్కడ పాల్గొన్న క్రీడాకారులు నిరూపించారన్నారు. మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతీరోజు వ్యాయామం, నడకను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడాకారులకు ఎందులోనూ తీసిపోని విధంగా మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోటీల్లో నడక, పరుగు, జావెలింగ్‌త్రో ఆటలతోపాటు వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా కమిటీ సభ్యులు బి.శంకర్, కె.ప్రసాద్, ఎస్.పూర్ణ, ఎ.సుమలత, వివిఎస్.భగవాన్, మోహన్, రమేష్, మధు,డేవిడ్, కేశవ రెడ్డి, కోటేశ్వరరావు,రాఘవరావు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. పోటీలకు సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్, సదాశివపేట్ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని పలు పోటీల్లో పతకాలను కైవసం చేసుకున్నారు.

సీపీఐ ప్రచార జాతాను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): సీపీఐ భారత గడ్డ మీద భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబరు 26న నిర్వహిస్తున్న ఛలో ఖమ్మం ప్రచార జాతాను విజయవంతం చేయాలని సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ కోరారు. బాసర నుంచి ఖమ్మం చేరుకుంటున్న ప్రచార జాతా డిసెంబర్ 19న కూకట్‌పల్లికి వస్తున్న సందర్భంగా కూకట్‌పల్లి బస్టాప్ వద్ద ప్రచార జాతాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 37, వంకాయ 45, బెండ 55, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 40, కాకర 51, బీర 51, క్యాబేజీ 21, బీన్స్ 40, క్యారెట్ 63, గోబిపువ్వు 30, దొండ 55, చిక్కుడు కాయ 60, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 15-20, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, నిమ్మకాయలు 16-20, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30వరకు అందుబాటులో ఉంటాయి.

సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

జడ్సీ అపూర్వ్‌చౌహాన్



జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేత శ్రీనివాస్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అన్నారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి టౌన్‌ప్లానింగ్‌కు 14, ఇంజనీరింగ్‌కు 8, అర్బన్ బయోడైవర్సిటీకు 3, శానిటేషన్, ఎలక్ట్రికల్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున 27 ఫిర్యాదులు అందాయని తెలిపారు. సమస్యలను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టకుండా సర్కిల్స్ పరిధిలోనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జడ్సీ అధికారులను ఆదేశించారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడండి

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే నం.908లోని హిందూ శ్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించాలని బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జడ్సీ అపూర్వ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడేందుకు ప్రహరీ నిర్మించాలని ఆయన కోరారు.



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న భాగ్యనగర్‌కాలనీ వాసులు

సెల్లార్‌లో మద్యం షాపును తొలగించాలి

హైదర్‌నగర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వచ్చాయి. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను అరికట్టాలని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా కృష్ణవేణి కాంప్లెక్స్‌లోని సెల్లార్‌లో పార్కింగ్ స్థలంలో అక్రమంగా షటర్లు నిర్మించి వైన్‌షాపు నిర్వహిస్తున్నారని తెలిపారు. వైన్‌షాపుకు వచ్చేవారు వాహనాలను ఇష్టాను సారం రోడ్డుపై పార్కు చేయడంతో రాకపోకలు సాగించేందుకు, అదేవిధంగా ఆ రోడ్డు వెంట మహిళలు రాకపోకలు సాగించలేకపోతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు స్పందించి మద్యం షాపును తొలగించడంతో పాటు పార్కింగ్ స్థలంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాకతీయ సేవా సమితి సభ్యులు



కార్తీకమాసం పూజల్లో పాల్గొన్న కాకతీయ సేవా సమితి మహిళలు

ఘనంగా కాకతీయ సేవా సమితి వనభోజనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకతీయ సేవాసమితి కేపీహెచ్‌బీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వనభోజనాలు ప్రగతి రిసార్ట్స్‌లో ఘనంగా జరిగాయి. జీవితకాలపు సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రముఖులు హాజరై రోజంతా ఉసిరి వనంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. ప్రకృతి దీపోత్సవం, శివ పుష్పార్చన, ఈశ్వరునికి అఖండ హారతులు నిర్వహించారు. అధ్యక్షుడు గణేశుని అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అడ్వైజరీ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆలూరి శంకర్, కోశాధికారి చంద్ర వెంకటేశ్వరరావులు సంఘంలోని ఔత్సాహిక పారిశ్రామిక, విద్యాలయాల స్థాపకులను కాకతీయ సేవా సమితి సభ్యులు సత్కరించారు. సహపంక్తి భోజనాలతో పాటు రోజంతా ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమ్మవారు ఇతరులకు సహాయపడే గుణం, శ్రమించే తత్వాన్ని భావితరాలకు అందించాలని వారు తీర్మానించారు.



వినాయకనగర్‌లో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : ఆవుల

కూకట్‌పల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో ఉన్న సమస్యలు పరిష్కరానికి కృషిచేస్తామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వినాయకనగర్‌లో రూ.23లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కోట్లాది రూపాయలతో డివిజన్‌లో చాలవరకు అభివృద్ధి పనులు పూర్తిచేశామన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆశ, వినాయకనగర్ కాలనీ అధ్యక్షుడు సిద్ధిరాములు, శివకుమార్, బాల్‌రాజ్, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దయతో అందరూ బాగుండాలి: కార్పొరేటర్

కూకట్‌పల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దయతో అందరూ చల్లంగా ఉండాలని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. సోమవారం ఓల్డ్ బోయినపల్లి చెరువు సమీపంలోని అంజయ్య నగర్ కట్ట మైసమ్మ ఆలయం వద్ద సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ పడిపూజ నిర్వహించారు. పడిపూజలో అయ్యప్ప భక్తులు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్‌ను స్వాములు ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అంజయ్యనగర్ చెరువు కట్టమైసమ్మ వద్ద నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో కార్పొరేటర్ నర్సింహయాదవ్

కార్తీక మాసం.. ఆధ్యాత్మికం





శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పూజల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శివాలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాదాపూర్ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. కార్తీక మాస చివరి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మియాపూర్ ధర్మపురిక్షేత్రం, మియపూర్ శివాలయం, చందానగర్, హఫీజ్‌పేట, లింగంపల్లి, జేపీఎన్ నగర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు పాల్గొని శివయ్యకు రుద్రాభిషేకాలు చేశారు. మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు.





జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

హఫీజ్‌పేట్ అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు పూర్తిచేయాలని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ డివిజన్ మేనేజర్‌లకు వినతి పత్రం అందజేశారు. అంతే కాకుండా నీటి పైపుల లీకేజీ, సీసీ రోడ్ల పనులు, శ్మశాన వాటికకు నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రమణయ్య, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, బీజేపీ నాయకులు నరసింహ, మల్లేష్, సదా శివం పాల్గొన్నారు.


హఫీజ్‌పేట వాటర్‌వర్క్స్ జీఎంకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

మంచినీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ముజఫర్‌నగర్‌లో మంచినీరు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు హఫీజ్‌పేట వాటర్‌వర్క్స్ జీఎంని కలిసి విజ్ఞప్తి చేశారు. మియాపూర్ పరిధిలో గల ముజఫర్ అహ్మద్ నగర్ బస్తీలో వెనుక భాగంలో ఉన్న నాలుగు లైన్లలో ఉన్న ప్రజలకు సరిగ్గా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ముజఫర్ అహ్మద్ నగర్‌లో అండర్ డ్రైనేజ్ లైన్ పాడైందన్నారు. దీనిపై అధికారులు స్పందించిన నవంబర్ చివరలోగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) సీనియర్ నాయకురాలు కుంభం సుకన్య మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి డివిజన్ కమిటీ సభ్యులు శివాని, ఇందిరా బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

'బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం'

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేసిన వారికి, సహకరించిన వారికి రెండేళ్ల జైలు శిక్ష, లేదా రూ. లక్ష జరిమానా విధిస్తారని శేరలింగంపల్లి ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ఠాకూర్ కోమలబాయి అన్నారు. మార్తాండనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని 'బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం' అని ప్రచారం నిర్వహించారు. పెంపుడు జంతువులకు పిల్లలు పుడితే సంతోషిస్తాం.. కానీ ఇంట్లో ఆడపిల్ల పుడితే బాధపడే పద్ధతి మారాలన్నారు. అనంతరం ఆడపిల్లలను కాపాడదామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఉద్యోగులు, కాలనీ వాసులు రాజీ, గీత, దుర్గ, అస్మాబేగం, ఎంపీడీఓ సునంద, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్‌గౌడ్, తదితరులు

హ్యాపీ బర్త్ డే.. నవీన్‌యాదవ్

హైదర్‌నగర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్‌గౌడ్ తన మిత్రబృందంతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాచమల్ల క్రిష్ణగౌడ్, విక్రమ్‌గౌడ్, మహేష్ గౌడ్, బాబుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

గచ్చిబౌలి,నవంబరు17(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం నాయకుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో సోమవారం అయ్యప్పమహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాలాధరణ చేసిన స్వాములు భజన పాటలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాలాధరణ చేసిన స్వాములు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మండల పూజలు ప్రారంభం

భెల్‌కాలనీ, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): 'స్వామియే శరణమయ్యప్ప' అంటూ అయప్ప భక్తుల శరణుఘోషలు, శబరి గిరీశుని నామస్మరణలతో బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోగల హరిహరసుతుడు అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం మండల పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కేరళ సంప్రదాయ బద్ధంగా, ఆలయ తంత్రీల ఆధ్వర్యంలో విశేషపూజల నడుమ మండల పూజలను వైభవోపేతంగా నిర్వహించారు.


సత్యసాయి మందిరంలో పూజలు

కనుల పండువగా శివపార్వతి కల్యాణం

భెల్‌కాలనీ, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో అట్టహాసంగా జరుగుతున్న సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిత్య వేడుకలతో పాటు విశేష ఉత్సవం జరిగింది. ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, వేద పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పుష్ప మండపంలో శివపార్వతి కల్యాణంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం బాబా మందిర ప్రాంగణంలో కార్తీక దీపోత్సవం జరిగింది. కాగా మంగళవారం వేడుకల్లో నిత్య పారాయణంతో పాటు దుర్గాసప్తపతి పారాయణం జరగనుంది.


వివిధ క్రీడల్లో పాల్గొన్న మహిళా క్రీడాకారులు


మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అట్టహాసంగా అథ్లెటిక్ పోటీలు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 180మంది క్రీడాకారులు

భెల్‌కాలనీ, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల హాకీ మైదానంలో సంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి. దాదాపు 180మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్, చీఫ్ ప్యాట్రన్ సోము సత్యనారాయణ, అనంతరెడ్డి తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు వయస్సుతో నిమిత్తం లేదని ఇక్కడ పాల్గొన్న క్రీడాకారులు నిరూపించారన్నారు. మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతీరోజు వ్యాయామం, నడకను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడాకారులకు ఎందులోనూ తీసిపోని విధంగా మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోటీల్లో నడక, పరుగు, జావెలింగ్‌త్రో ఆటలతోపాటు వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా కమిటీ సభ్యులు బి.శంకర్, కె.ప్రసాద్, ఎస్.పూర్ణ, ఎ.సుమలత, విఎస్.భగవాన్, మోహన్, రమేష్, మధు,డేవిడ్, కేశవ రెడ్డి, కోటేశ్వరరావు,రాఘవరావు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. పోటీలకు సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్, సదాశివపేట్ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని పలు పోటీల్లో పతకాలను కైవసం చేసుకున్నారు.

యోగేశ్వర ఆలయంలో మృత్యుంజయ హోమం

భెల్‌కాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం.. మాసశివరాత్రి సందర్భంగా మంగళవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ వేంకటేశ్వర-యోగేశ్వరస్వామి దేవస్థానంలో మహామృత్యుంజయ హోమం జరుగుతుందని దేవాలయ అర్చకుడు దత్తుశర్మ తెలిపారు. ఉదయం అమృతపాశుపత సహిత అమృత వర్షిణిమూలిక అభిషేకం, అఘోరరుద్ర సహిత మహామృత్యుంజయ హోమం, సాయంత్రం యోగేశ్వర స్వామి కల్యాణం జరుగుతాయి. టౌన్‌షిప్‌లో సాయిబాబా దేవాలయం, ఎంఐజీ కాలనీ శ్రీరామాలయంలో హోమాలు, మాసశివ రాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి.


న్యాజ్‌లో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా

న్యాజ్‌లో ప్రార్థనలు

రాయదుర్గం, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో నిర్వహించిన న్యాజ్‌లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఖాదర్‌ఖాన్, ముక్‌బూల్, తాహిర్, బురాన్, అనిల్ సింగ్ పాల్గొన్నారు.

హత్య కేసు ఛేదించిన పోలీసులు

నలుగురు నిందితుల అరెస్ట్.. రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం


కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసీపీ శ్రీధర్

రాయదుర్గం, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం లెదర్ ఇండస్ట్రీ సమీపంలో జరిగిన ఓ వ్యక్తి హత్య కేసును రాయదుర్గం పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ వివరాలు వెల్లడించారు. ఈనెల 11న రాయదుర్గం లెదర్ ఇండస్ట్రీ వద్ద ఓ వ్యక్తి గాయాలతో పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. బాధితుడిని వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అదే రోజు ఉదయం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదయింది. ఈ కేసు ఆధారంగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తిని సౌరబ్‌కుమార్ (24)గా పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ 13వ తేదీన మృతిచెందాడు. ఈ కేసు విచారణలో సెంట్రింగ్ కర్రలతో దాడిచేసినట్లు ఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా ఓ ద్విచక్రవాహనం అనుమానాస్పదంగా కనిపించింది. నడుచుకుంటూ వస్తున్న సౌరబ్‌కుమార్‌ను బైక్‌పై ఉన్న నలుగురు దుండగులు ఎక్కించుకుని అతని చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ఇవ్వాలని బలవంతం చేశారు. సౌరబ్ వాగ్వాదానికి దిగడంతో దుండగులు సెంట్రింగ్ కర్రలతో దాడిచేసి బలవంతంగా ఫోన్ లాక్కొని పరారయ్యారు. ఈ దాడి కారణంగానే సౌరబ్‌కుమార్ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మహమ్మద్‌తో పాటు ఇద్దరు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద దాడికి ఉపయోగించిన రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పెన్షనర్ల సమస్యలపై నిరంతర పోరాటం



ధర్నా చేస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు

భెల్‌కాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వైకుంఠరావు అన్నారు. ఈపీఎఫ్ పెన్షనర్స్ విద్రోహ దినం పేరిట సోమవారం ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ముందుగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో ర్యాలీ నిర్వహించి, భెల్ పరిశ్రమ అభివృద్ధి కోసం శ్రమించిన విశ్రాంత కార్మికులకు యాజమాన్యం అండగా ఉండాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శి రామారావు మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరువు భత్యం చెల్లించాలని, కనీస పెన్షన్ రూ.9వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ చెల్లింపులో వివక్ష విడనాడి అందరికీ సమానంగా వర్తించే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వం ఈపీఎఫ్‌ను ప్రైవేటీకరణ చేయడానికి యత్నించే ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత వైద్యసేవలు అందించాలని కోరారు. ఉన్నత పెన్షన్ కోసం జరిపిన సుదీర్ఘపోరాటంలో సాధించిన విజయం వల్ల 900మంది అర్హులలో 700 మందికి ఉన్నత పెన్షన్ మంజూరైందని తెలిపారు. అసోసియేషన్ నిర్వహించిన అవిశ్రాంత పోరాటం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మిగిలిన వారికి సైతం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీనియర్ కార్మికులకు కనీస పెన్షన్‌కు అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం సాగించాలని.. అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నాలో అసోసియేషన్ డిప్యూటీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, సభ్యులు వెంకట్‌రెడ్డి, నాయుడు, దేవేంద్రాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రీ మెచ్యూరిటీ డెలివరీల్లో ప్రాణాలు కాపాడటమే ముఖ్యం'



సదస్సు ప్రారంభిస్తున్న మెడికవర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): నెలలు నిండకుండా పలు సమస్యలతో పుట్టిన పిల్లల ప్రాణాలు కాపాడటమే కాకుండా ప్రతీ బిడ్డకు ఆరోగ్య కరమైన భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని మెడికవర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.హరికృష్ణ అన్నారు. వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ డేని పురస్కరించుకొని హైటెక్ సిటీలోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ ఆస్పత్రిలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో మెడికవర్ ఆస్పత్రిలో 1200 మంది కంటే ఎక్కువ శిశువులకు అందులో 680 మంది నెలలు నిండని పిల్లలకు అత్యాధునిక పరికరాలతో చికిత్స అందించామన్నారు. తమ వద్ద 23 నుంచి 26 వారాల గర్భదశలో కేవలం 550 నుంచి 950 గ్రాముల బరువుతో జన్మించిన శిశువులకు చికిత్స అందించామని, వారు ఇప్పుడు ఆరోగ్యంగా ఎదుగుతున్నారని తెలిపారు. నియోనాటాలజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రీ మెచ్యూర్ బేబీల ప్రయాణం ఎంతో సున్నితమైందని నిపుణులైన వైద్య బృందం కలిసి అత్యుత్తమ ఫలితాలను సాధించామన్నారు.

టీఎన్‌జీఓస్ భూములు ఇవ్వాల్సిందే : మారం


మాట్లాడుతున్న టీఎన్‌జీఓస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్

రాయదుర్గం, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు కేటాయించిన భూములు ఇవ్వాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. గచ్చిబౌలి భాగ్యనగర్ టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీ సోమవారం అత్యవసర సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి టీఎన్‌జీఓస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముజీబ్ హుస్సేని, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భాగ్యనగర్ టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు కేటాయించిన భూములు ఇవ్వాలని అన్నారు. తాము చేస్తున్న దీక్షలు 125రోజులు కావడంతో ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తమ ప్లాట్లు తమకు తిరిగి ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడా మాట్లాడామని, మా భూమి మాకు ఇవ్వాలని కోరామని తెలిపారు. టీఎన్‌జీఓస్ ఉద్యోగుల భూమి సమస్యను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.


ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న భాగ్యనగర్‌కాలనీ వాసులు

సెల్లార్‌లో మద్యం షాపును తొలగించాలి


హైదర్‌నగర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వచ్చాయి. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను అరికట్టాలని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా కృష్ణవేణి కాంప్లెక్స్‌లోని సెల్లార్‌లో పార్కింగ్ స్థలంలో అక్రమంగా షటర్లు నిర్మించి వైన్‌షాపు నిర్వహిస్తున్నారని తెలిపారు. వైన్‌షాపుకు వచ్చేవారు వాహనాలను ఇష్టాను సారం రోడ్డుపై పార్కు చేయడంతో రాకపోకలు సాగించేందుకు, అదేవిధంగా ఆ రోడ్డు వెంట మహిళలు రాకపోకలు సాగించలేకపోతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు స్పందించి మద్యం షాపును తొలగించడంతో పాటు పార్కింగ్ స్థలంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


శ్రీనివాస్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

వృత్తి ధర్మంతోనే సమాజంలో గుర్తింపు: కార్పొరేటర్


గచ్చిబౌలి, నవంబరు17(ఆంధ్రజ్యోతి): వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపు ఇస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పదవీ విరమణ చేసిన శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించారు. అనంతరం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా చేశారని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డులు అందుకున్నారన్నారు.

కార్తీక మాసం.. ఆధ్యాత్మికం




శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పూజల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శివాలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాదాపూర్ శివాలయంలో భక్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. కార్తీక చివరి సోమవారం కావడంతో భక్తులు శివాలయాలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మియాపూర్ ధర్మపురి క్షేత్రం, మియపూర్ శివాలయం, చందానగర్, హఫీజ్‌పేట, లింగంపల్లి, జేపీఎన్ నగర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు పాల్గొని శివయ్యకు రుద్రాభిషేకాలు చేశారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 132కేవీ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, చంద్రగిరినగర్ చౌరస్తా, అంబేడ్కర్‌నగర్, ఉమాదేవినగర్, ఎన్టీఆర్‌నగర్, జనని స్కూల్ లైన్, చంద్రగిరినగర్ దర్గాలైన్, బాలాజీ స్కూల్ లైన్, పీపీనగర్, మజీద్ లైన్, జహంగీర్ బస్తీ, ఇందిరానగర్ బీ, ఎంఎఫ్ ఫంక్షన్‌హాల్, తిరుపతిరెడ్డి బస్తీ, ఎస్వీబీ నగర్‌లలో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గంజాయి రహిత సమాజాన్ని నిర్మించాలి

● సీపీఐ నాయకులు



సీఐకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నిజాంపేట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గంజాయి రహిత సమాజాన్ని నిర్మించాలని సీపీఐ నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు సోమవారం సీఐ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడారు. బాచుపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గృహకల్ప, డబుల్ బెడ్ రూం ప్రాంతాల్లో గంజాయి సేవించే వారు పెరిగిపోతున్నారని, వారిపై నిఘాపెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. యువత గంజాయిని సేవించడం వల్ల మతిస్థిమితం కోల్పోతున్నారని, ఈ మధ్య కాలంలో జగద్గిరిగుట్టలో పట్టపగలే నడిరోడ్డుపై కత్తులతో దాడి చేసిన సంఘటన చూశామన్నారు. అలాగే రాజీవ్ గృహకల్పలో దాడులు జరిగాయని గుర్తు చేశారు. గంజాయి లేని సమాజాన్ని నిర్మించేందుకు సీపీఐ పార్టీ తరపున కృషి చేస్తామన్నారు. ఆశి యాదయ్య, దస్తగిరి పాల్గొన్నారు.

వీధుల్లో కుక్కల తరలింపు


వీధి కుక్కలను పట్టుకుంటున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లో వీధి కుక్కలను సోమవారం సంబంధిత అధికారులు తరలించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపునగర్, పద్మానగర్, వాజ్‌పాయినగర్, సంజీవయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో ఇటీవల వీధి కుక్కలు ఎక్కువై ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఈ విషయంపై ఈ నెల 13న వీధి కుక్కల సంచారంతో భయం..భయం అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. స్పందించిన సిబ్బంది సోమవారం బాపునగర్ తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో తిరుగుతున్న కుక్కలను పట్టుకుని తీసుకెళ్లారు.


తహసీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న సీపీఐ నాయకులు

దేవాలయ భూములను కాపాడండి

● తహసీల్దార్‌కు సీపీఐ నాయకుల వినతి

గాజులరామారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట దేవాలయ భూములను కాపాడాలని సీపీఐ నాయకులు తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, సర్వే నంబర్ 348/1లోని ప్రభుత్వ భూమిలో వేంకటేశ్వర ఆలయానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం, శ్రీనివాస్, సదానంద్, సాయిలు, కుమార్, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో ఆలయాలు కిటకిట


కూరగాయల అలంకరణలో ఉమామహేశ్వర స్వామి

షాపూర్‌నగర్/పేట్‌బషీరాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఉమామహేశ్వరకాలనీ, పేట్‌బషీరాబాద్‌లోని శివాలయం, రంగారెడ్డినగర్ శివాలయం తదితర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివాలయాల్లో భక్తులు తెల్లవారు నుంచే కార్తీక దీపాలు వెలిగించి, స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఉమా మహేశ్వరాలయంలో స్వామి వారిని కూరగాయలతో అలంకరించారు. ఆలయ వ్యవస్థాపకుడు మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బస్తీ నాయకుడి బెదిరింపు..
మహిళ ఆత్మహత్యాయత్నం

జీడిమెట్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బస్తీ నాయకుడి బెదిరింపుతో ఓ మహిళ ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార.. భూదేవిహిల్స్ డీబ్లాక్‌లో నివాసముంటున్న మనీషా(30)ని స్థానికంగా ఉన్న ఓ నాయకుడు ఇళ్లు కూల్చివేస్తామని బెదిరించాడు. ఆందోళన చెందిన ఆమె సోమవారం ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గంజాయి విక్రేత అరెస్ట్

జీడిమెట్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయిని విక్రయించడానికి యత్నిస్తున్న వ్యక్తిని బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన సూర్యకాంత్ స్వాన్(28) స్థానికంగా సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం 9గంటల సమయంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పైప్‌లైన్‌రోడ్‌లో గంజాయి విక్రయించడానికి యత్నించగా ఎస్‌ఓటీ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని 5కిలోల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారు రూ.2.50లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి జీడిమెట్ల పోలీసులకు అప్పగించినట్లు ఎస్‌ఓటీ పోలీసులు తెలిపారు.

● పరామర్శ



సౌదీ అరేబియాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పద్మావతినగర్ కాలనీకి చెందిన రహీమున్నీసా (60) మృతి చెందారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సబీహా బేగం సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

- అల్లాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి)

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

● సూచిక బోర్డులు కరువు
● ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
● పట్టించుకోని అధికారులు.. ప్రజాప్రతినిధులు

గాజులరామారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గాజులరామారంలోని పలు ప్రధాన రహదారుల్లోని మూల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. సూచిక బోర్డులు లేకపోవడం.. రోడ్డు మధ్యలో డివైడర్ లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రమాదకర మలుపులు..

గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్, ద్వారకానగర్ కమాన్, రాంకీ అపార్టుమెంట్, ఎల్ఎన్ బార్ వద్ద ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. గతంలో ద్వారకానగర్ కమాన్ వద్ద స్పీడ్‌గా వస్తున్న కారు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జయ్యింది. అదృష్టవశాత్తు అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అలాగే ఎల్ఎన్ బార్ సమీపంలో ఉన్న కైసర్‌నగర్ నుంచి దేవేందర్‌నగర్ మీదుగా వేగంగా వచ్చిన కారు యూటర్న్ తీసుకోబోయి.. సమీప బస్తీలో ఉంటున్న వ్యక్తిని ఢీకొట్టడంతో వంద మీటర్ల మేర ఎగిసి పడి, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కైలాస్ వద్ద వున్న మూల మలుపులో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ కోల్పోయి ఒకదానికొకటి ఢీకొని


రాంకీ అపార్టుమెంట్ వద్ద మూలమలుపు


సూచిక బోర్డు లేని కైలాస్‌హిల్స్ మూలమలుపు

ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో స్థానికులు ప్రమాదాల నివారణపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలుపుతున్నారు. కనీసం సూచిక బోర్డులు కూడా ఏర్పాటు


ప్రమాదకరంగా ఉన్న ద్వారకానగర్ కమాన్ మూలమలుపు

చేయడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రమాదాల నివారణకు మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు, డివైడర్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

డివైడర్ ఏర్పాటు చేయాలి



రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్డుపై వాహనాలు ఎక్కువగా వస్తాయి. ద్విచక్ర వాహనదారులు ఇష్టారీతిగా, వేగంగా వెళ్తుంటారు. రోడ్డు మధ్యలో స్పీడ్ బ్రేకర్లు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అధికారులు స్పందించి ప్రమాదాలను తగ్గించాలి.

- చిన్న, స్థానికుడు, మహాదేవపురం

ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలి

● ఎంపీ ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి ప్రాంతంలో జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమై మూడేళ్లవుతున్నా నేటికీ పూర్తి కాలేదన్నారు. ప్రయాణికులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలవు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల అలసత్వ పనులతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్, అధికారులు మనోజ్, అశోక్‌లపై ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. రోడ్డులకు గుంతలను పూడ్చి, వాహనాలను వేగంగా వెళ్లేలా చూడాలన్నారు. ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు


ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రాజిరెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బీజేపీ కొంపల్లి పట్టణ అధ్యక్షుడు సతీష్, శివాజీరాజు, సరితారావు, మాధురి, శ్రీనివాస్, శివాజీ, రామిరెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, సువర్ణ, కృష్ణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్/ పేట్ బషీరాబాద్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని డీసీ మల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 6, గాజులరామారం సర్కిల్ పరిధిలో రెండు ఫిర్యాదులు వచ్చాయి. అదే విధంగా ఏపీహెచ్‌బీ కాలనీలోని జల మండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యాదులు అందాయని జీఎం మాధవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలను ఏర్పాటు చేయండి

గాజులరామారం: గాజులరామారం డివిజన్‌లోని లెనిన్‌నగర్,



డీసీ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

సీ-బ్లాక్ చౌరస్తాలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, స్వామి, శ్రీనివాస్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో స్నేహం చేయండి

● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చందన


గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ చందన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాను పక్కన పెట్టి పుస్తకాలతో స్నేహం చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చందన విద్యార్థులకు సూచించారు. లైబ్రరీ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. చందన మాట్లాడుతూ, విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా పుస్తక అధ్యయనం చేయాలన్నారు. పోటీ పరీక్షలు, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుటకు కంప్యూటర్, శాస్త్ర సాంకేతిక అంశాలకు సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ మధుసూదన్, అధ్యాపకులు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, ఉదయ్, పద్మ, మంజుల, జలీల్, జానారెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

● పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ

కూకట్‌పల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దయతో అందరూ బాగుండాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కోరుకున్నట్టు చెప్పారు. సోమవారం ఓల్డుబోయినపల్లి చెరువు సమీపంలోని అంజయ్య నగర్ కట్ట మైసమ్మ ఆలయం వద్ద సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ పడిపూజ నిర్వహించారు. పడిపూజలో అయ్యప్ప భక్తులు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పడిపూజలో కార్పొరేటర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వాములు కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. అయ్యప్ప పడి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన ఇద్దరు అరెస్ట్

జీడిమెట్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పిస్తానని ఒకరు.. ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తానని మరొకరు ప్రజలను మోసగించారు. వారి వద్ద డబ్బులు వసూలు చేసి ముఖం చాటేశారు. మోసపోయామని గ్రహించిన బాధితులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు వివరాలు వెల్లడించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని అనేక మందిని మోసం చేసి లక్షల రూపాయాలు దండుకున్న వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బొడిమిశెట్టి హరిబాబు అనే వ్యక్తి తాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే పీఏనని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని దాదాపు 83 మంది వద్ద రూ.లక్ష నుంచి రూ.2లక్షలు వసూలు చేశాడు. బాధితుడు తైలం రమేశ్ ఈ నెల 14న జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ప్రస్తుతం 8 మంది బాధితుల నుంచి ఆధారాలు సేకరించి హరిబాబును సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉందని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని..

అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో ఉద్యోగాలిప్పిస్తానని మాయమాటలు చెప్పి అనేక మంది వద్ద డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల సీఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కనిపాక చంద్రశేఖర్ అనే వ్యక్తి అగ్రికల్చర్ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని 30 మంది వద్ద రూ.32వేల నుంచి రూ.10లక్షల వరకు వసూలు చేశాడు. బాధితులు కొంత కాలం తర్వాత నిలదీయడంతో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ లెటర్ ప్రింట్ చేసి బాధితులకు ఇచ్చాడు. మోసపోయామని గుర్తించిన బాధితులు మళ్లీ నిలదీయడంతో బాధితులకు నకిలీ కరెన్సీ నోటులు ఇచ్చి తప్పించుకోవడానికి యత్నించాడు. బాదితులు నకిలీ నోట్లుగా గుర్తించి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు చంద్రశేఖర్‌ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

● ఫుట్‌పాత్‌లపై పిచ్చి మొక్కలు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి వెంకటేశ్వరనగర్ చౌరస్తా వరకు సుమారు రూ.15 లక్షలు వెచ్చించి రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ను నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యంతో ఫుట్ పాత్‌లపై పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో పాదచారులు రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్నారు. అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లపై పిచ్చిమొక్కలు తొలగించి పాదచారులకు ఉపయోగపడేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

- కుత్బుల్లాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి)

● ఫుట్‌పాత్‌లపై దుకాణాల తొలగింపు



ఫుట్‌పాత్‌లపై వెలసిన దుకాణాలను మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం తొలగించారు. నిజాంపేట కమాన్ నుంచి హనుమాన్ దేవాలయం వరకు వెలసిన దుకాణాలను ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. అలాగే ఐదు ఆటోలు, 11 తోపుడు బండ్లను స్వాధీనం చేసుకున్నారు.

- నిజాంపేట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి)


వివిధ క్రీడల్లో పాల్గొన్న మహిళా క్రీడాకారులు


మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అట్టహాసంగా అథ్లెటిక్ పోటీలు

రాష్ట్ర స్థాయి పోటీలకు 180మంది క్రీడాకారులు

భెల్‌కాలనీ, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని హాకీ మైదానంలో సంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి. దాదాపు 180మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్, చీఫ్ ప్యాట్రన్ సోము సత్యనారాయణ, అనంతరెడ్డి తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు వయస్సుతో నిమిత్తం లేదని క్రీడాకారులు నిరూపించారన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతీరోజు వ్యాయామం, నడకను అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు ఎందులోనూ తీసిపోని విధంగా మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులు పోటీపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పోటీల్లో నడక, పరుగు, జావెలింగ్‌త్రో ఆటలతో పాటు వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా కమిటీ సభ్యులు శంకర్, ప్రసాద్, పూర్ణ, సుమలత, వీఎస్.భగవాన్, మోహన్, రమేష్, మధు, డేవిడ్, కేశవరెడ్డి, కోటేశ్వరరావు, రాఘవరావు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. పోటీలకు సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్, సదాశివపేట్ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొని పలు పోటీల్లో పతకాలను కైవసం చేసుకున్నారు.

సీపీఐ ప్రచార జాతాను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న నిర్వహిస్తున్న చలో ఖమ్మం ప్రచార జాతాను విజయవంతం చేయాలని పార్టీ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ కోరారు. బాసర నుంచి ఖమ్మం చేరుకుంటున్న ప్రచార జాతా డిసెంబర్ 19న కూకట్‌పల్లికి వస్తుందని, కూకట్‌పల్లి బస్టాప్ వద్ద ప్రచార జాతను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 37, వంకాయ 45, బెండకాయ 55, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 40, కాకరకాయ 51, బీరకాయ 51, క్యాబేజీ 21, బీన్స్ 40, క్యారెట్ 63, గోబిపువ్వు 30, దొండకాయ 55, చిక్కుడు కాయ 60, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 26, కీర 23, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, చిలగడదుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.